## కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు వినతి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జూలూరుపాడు, జూన్ 19: మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మున్నూరు కాపు సంఘం నాయకులు మండల రెవెన్యూ అధికారులకు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. బాపట్ల మురళి, రోకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, చౌడం నర్సింహారావు, మల్లెల నాగేశ్వరరావు, బొడ్డు కృష్ణయ్య, రోకటి రంగారావు, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు సీఐగా శ్రీనివాస్



జూలూరుపాడు, జూన్ 19: జూలూరుపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్(సీఐ)గా ఇస్లావత్ శ్రీనివాస సోమవారం విధుల్లో చేరారు. ఆయన ఇప్పటివరకు మహబూబాబాద్ సెంట్రల్ క్రైం పోలీస్ స్టేషన్ సీఐగా పనిచేశారు. బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడి సీఐ వసంత్‌కుమార్‌ను వరంగల్ ఐజీ కార్యాలయానికి అటాచ్ చేశారు.

## బుడియాబాపు జాతర



భోగ్‌భండారో పూజల్లో పాల్గొన్న బంజారాలు

లక్ష్మీదేవిపల్లి, జూన్ 19: స్థానిక కేఎస్‌ఎం దాబా వద్ద సోమవారం జిల్లా బుడియాబాజు జాతర (సేవాలాల్ జయంతి)ను బదావత్ కృష్ణ సాధు నిర్వహించారు. భోగ్‌బండారో పూజా కార్యక్రమాలు చేశారు. గిరిజన పెద్దలు తేజావత్ రాములు మహారాజ్, పూజారి శంకర్ సాధు, ఈరు సాధు, సోమ్లీ సాధు, లకాదేశ సాధు, మోహన్ నాయక్ పాల్గొన్నారు.

## సింగరేణి జీఎం జక్కం రమేష్‌కు సన్మానం



జీఎం జక్కం రమేష్‌ను సన్మానిస్తున్న నాయకులు

రామవరం, జూన్ 19: సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేష్.. కార్పొరేట్ జీఎం(సీపీపీ)గా బదిలీ అయ్యారు. ఆయనకు అధికారులు, కార్మిక నాయకులు సోమవారం సన్మానించారు. ఎండీ రజాక్, సామ్యూల్ సుధాకర్, వెంకటాచారి, నరసింహారావు, లక్ష్మణమూర్తి, రమణారావు, నరసింహారావు, బుడగం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న బసవయ్య

కొత్తగూడెం సింగరేణి, జూన్ 19: సింగరేణి ఆధ్వర్యంలో ఈ నెల 21న యోగా దినోత్సవం జరగనుంది. హెడ్డాఫీస్ లాన్, స్టేజ్, ప్రాంగణం ఏర్పాట్లను జీఎం (పర్సనల్) కె.బసవయ్య సోమవారం పరిశీలించారు. డీజీఎం (పర్సనల్) శ్రీనివాసరావు, డీవైపీఎంలు శివకుమార్, రవికుమార్, వరప్రసాద్, సుందర్‌రాజు, పాస్‌నెట్ పాల్గొన్నారు.



చుంచుపల్లి: హరితోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



కొత్తగూడెం టౌన్: మొక్క నాటుతున్న కలెక్టర్ అనుదీప్



కొత్తగూడెం అర్బన్: మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే వనమా, కలెక్టర్ అనుదీప్, చైర్‌పర్సన్ సీతాలక్ష్మి

# హరిత తెలంగాణే లక్ష్యం

### ప్రతి ఒక్కరూ మొక్క నాటాలి.. సంరక్షించాలి

### ధన్బాద్ హరితోత్సవంలో ఎమ్మెల్యే వనమా

చుంచుపల్లి, జూన్ 19: హరిత తెలంగాణనే సీఎం కేసీఆర్ లక్ష్యమని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కనైనా నాటి, దానిని సంరక్షించి, భావి తరాలకు బాసటగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని ధన్బాద్‌లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా సోమవారం హరితోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కలెక్టర్ అనుదీప్, ఐటీడీఏ పీవో గౌతమ్‌తో కలిసి మొక్కలు నాటారు. ప్రజలనుద్దేశించి వనమా మాట్లాడుతూ... హరితహారం ద్వారా రాష్ట్రంలో అడవుల విస్తీర్ణం పెరిగిందని అన్నారు. చెట్లు ఎంత ఎక్కువగా ఉంటే.. అంతగా ఎక్కువగా ప్రాణ వాయువు అందుతుందని, సకాలంలో వర్షాలు కురుస్తాయని అన్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో రంజిత్ నాయక్, డీఆర్‌డీవో మధుసూదన్ రాజు, జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, జడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్‌వో అబ్బయ్య, ఎంపీడీవో మంగమ్మ, ఎంపీవో సత్యనారాయణ, ఎఫ్‌ఆర్‌వో ఉమ, హార్టికల్చర్ ఆఫీసర్ మరియన్న, ఎంపీపీ బదావత్ శాంతి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, ఎంపీటీసీ సభ్యులు అచ్చా నాగమణి, భూక్యా రుక్మిణి, పరమేష్, సర్పంచులు రాందాస్, పోడం సుజాత, మోతి, పద్మ, ఉప సర్పంచ్ రవి, కౌన్సిలర్లు వేణు, కోలాపురి ధర్మరాజు, పల్లపు లక్ష్మణ్, దూడల బుచ్చయ్య, ఉమర్, నిమ్మల సాగర్, అజీజ్‌ఖాన్, ప్రసాద్, కన్నె, బుచ్చయ్య, యాకయ్య, అచ్చా నరేందర్, కర్రి అపర్ణ, గౌస్, పితాని సత్యనారాయణ, బాలాజీ నాయక్, మజీద్, పురుషోత్తం, రెడ్డి బ్రదర్స్, కొయ్యడ శ్రీను, అవునూరి చం ద్రయ్య, రాజేందర్, దొమ్మేటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### ఐడీవోసీలో..

కొత్తగూడెం టౌన్, జూన్ 19: సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(ఐడీవోసీ)లో జరిగిన వేడుకలో కలెక్టర్ అనుదీప్ మొక్క నాటారు. డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, ఏవో గన్యా తదితరులు పాల్గొన్నారు.

### పాల్వంచలో..

పాల్వంచ, జూన్ 19: పట్టణంలో హరితోత్సవంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, ఖాళీ ప్రదేశాల్లో అధికారులు, సిబ్బంది విస్తృతంగా మొక్కలు నాటారు. మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్, డీఎస్పీ వెంకటేష్, కేటీపీఎస్ సీఈలు వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రావు, అటవీశాఖ పాల్వంచ రేంజర్ అనిల్‌కుమార్, పౌర సరఫరాల శాఖ గోడౌన్ మేనేజర్ లక్మ్మోజి తదితరులు పాల్గొన్నారు.

### పాల్వంచ మండలంలో..

పాల్వంచ రూరల్, జూన్ 19: మండలంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ర్యాలీలు నిర్వహించి మొక్కలు నాటారు. తహసీల్దార్ రంగాప్రసాద్, ఎంపీడీవో అప్పారావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు బరపటి వాసుదేవరావు, ఎఫ్‌డీవో దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కొత్తగూడెంలో..

కొత్తగూడెం అర్బన్, జూన్ 19: పట్టణంలోని 6వ, 9వ వార్డులో హరితోత్సవం జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కలెక్టర్ అనుదీప్ మొక్కలు నాటారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### జూలూరుపాడులో..

జూలూరుపాడు, జూన్ 19: మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏపీవో రవి తదితరులు పాల్గొన్నారు.



పాల్వంచ రూరల్: వేడుకలో తహసీల్దార్, ఎంపీడీవో, డీసీఎంఎస్ వైస్ చైర్మన్



జూలూరుపాడు: మొక్క నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు